ముురుగు.. పరుగు

- పర్వత్‌నగర్‌లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ
- పట్టించుకోని అధికారులు
- స్థానికుల ఇబ్బంది



పర్వత్‌నగర్ ఆటోస్టాండ్ వద్ద రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

అల్లాపూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్‌లో మురుగు నీరు వరదలా ప్రవహిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో రహదారిపై నడిచే పాదచారులతో పాటు వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ సమస్యపై పలుమార్లు స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వరదలా.. మురుగునీరు

అసలే వర్షాకాలం.. చిన్న వాన పడినా రోడ్లన్నీ జలమయమవుతాయి. మ్యాన్‌హోళ్ల నుంచి నీరు రోడ్డుపైకి వస్తుంది. అలాంటి అప్రమత్తంగా ఉండి డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా హైటెక్‌సిటీకి కూతవేటు దూరంలో ఉన్న అల్లాపూర్ డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అల్లాపూర్ డివిజన్‌లోని పర్వత్‌నగర్, తులసినగర్, వివేకానందనగర్, గాయత్రినగర్, లక్ష్మీనగర్ కాలనీల్లో అనేక సమస్యలు తాండవిస్తున్నాయి. అందులో ప్రధానమైనది డ్రైనేజీ సమస్య. ప్రణాళిక లేని డ్రైనేజీ వ్యవస్థ వల్ల స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పర్వత్‌నగర్ ఆటోస్టాండ్ వద్ద ఉన్న రహదారిపై వారం రోజులుగా మురుగు నీరు పారుతోంది. ఈ ప్రాంతం మీదుగా కూకట్‌పల్లి, బాలాజీనగర్, ఇతర ప్రాంతాలకు వేలాది మంది ప్రయాణిస్తుంటారు. మురుగునీరు రోడ్డుపై పారుతుండడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా బల్దియా వారు స్పందించడం లేదంటూ స్థానికులు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

> **మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి**
>
> పర్వత్‌నగర్ ఆటోస్టాండ్ వద్ద రోడ్డుపై వారం రోజులుగా మురుగు నీరు పారుతోంది. అయినా అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదు. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లలేకపోతున్నాం. అధికారులు వెంటనే స్పందించి సత్వరమే మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలి.
>
> - బ్రహ్మ, పర్వత్‌నగర్ కాలనీవాసి

పొంగుతున్న మ్యాన్‌హోల్



జాతీయ రహదారి వైపు ఉన్న జేఎన్‌టీయూ చౌరస్తాలో రెండు రోజులుగా మ్యాన్‌హోల్ పొంగి పొర్లుతున్నా జలమండలి అధికారులు అటువైపు చూసిన పాపాన పోలేదు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులతో పాటు పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి)



సతీశ్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్‌రెడ్డి

రేపు సీపీఐ రాష్ట్ర మహాసభలు ప్రారంభం

- పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 19న గాజులరామారం మహారాజ ఫంక్షన్ హాల్‌లో సీపీఐ రాష్ట్ర మహాసభలు ప్రారంభమవుతాయని, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి కోరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి నివాసానికి చాడ వెంకట్‌రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ మహాసభలకు హాజరు కావాలని ఆహ్వానించారు. సీపీఐ మహాసభల్లో వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ ఉంటుందని చాడ వెంకట్‌రెడ్డి అన్నారు.



చేనేత రన్‌లో పాల్గొన్న రమేష్, ప్రేమ్‌కుమార్ తదితరులు

ఉత్సాహంగా చేనేత 3కే రన్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): చేనేత వస్త్రాలను ధరించాలని కోరుతూ ఆదివారం జేఎన్‌టీయూ టూ మలేషియన్ టౌన్‌షిప్ వరకు నిర్వహించిన 3కే రన్ ఉత్సాహంగా సాగింది. 3కే రన్‌లో పాల్గొన్న వారిని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, జనసేన ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, ఎస్పై శ్రీలతారెడ్డిలు అభినందించారు. చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలను ఆర్థికంగా ఆదుకుందామని వారు సూచించారు.

శ్మశానవాటిక సుందరీకరణ పనుల పరిశీలన



క్రిస్టియన్ శ్మశానవాటికను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండలోని హిందూ, క్రిస్టియన్ శ్మశానవాటికలను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆదివారం పరిశీలించారు. క్రిస్టియన్ శ్మశానవాటికలో చెట్లు నాటి సుందరీకరించాలని యూబీడీ అధికారులకు కార్పొరేటర్ సూచించారు. హిందూ శ్మశాన వాటికలో నిర్మిస్తున్న బర్నింగ్ ప్లాట్‌ఫామ్, సిట్టింగ్ గ్యాలరీ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇశ్రాయిల్, సత్యరాజు, దేవదాస్, సుమన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, యూబీడీ సూపర్‌వైజర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



దుర్గాప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పార్టీ నాయకులు

బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా దుర్గాప్రసాద్

హైదర్‌నగర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు కల్యాణి దుర్గాప్రసాద్ పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. తనకు పదవి రావడానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



వేణుగోపాలస్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో నిల్చున్న భక్తులు

ముగిసిన గోవర్ధనగిరి తిరునాళ్లు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): మలేషియన్ టౌన్‌షిప్ ఎదురుగా ఉన్న వేణుగోపాలస్వామి ఆలయంలో గోవర్ధన గిరి తిరునాళ్లు ఆదివారంతో ముగిశాయి. తిరునాళ్లలో భాగంగా చివరి రోజు మహా సుదర్శన హోమం, గోవింద గోపాల నామస్మరణలతో చక్రస్నానం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి, హరీష్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు వేణుగోపాల స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



శిబిరానికి ఎంపికైన క్రీడాకారులు

'వోక్సెన్'లో బాస్కెట్‌బాల్ శిక్షణ శిబిరం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ చాంపియన్‌షిప్ కోసం తెలంగాణ యువ క్రీడాకారులను సన్నద్ధం చేసేందుకు నగరంలోని వోక్సెన్ విశ్వవిద్యాలయంలో బాస్కెట్‌బాల్ రాష్ట్ర స్థాయి శిక్షణా శిబిరాన్ని తెలంగాణ బాస్కెట్‌బాల్ సంఘం (టీబీఏ) నిర్వహిస్తోంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ శిబిరాన్ని నిర్వహించనున్నట్టు టీబీఏ కార్యదర్శి పృథ్వీశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ట్రయల్స్‌లో ప్రతిభావంతులైన 25 మంది అమ్మాయిలు, 24 మంది అబ్బాయిలను శిబిరానికి ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులను వోక్సెన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ రౌల్ వి.రోడ్రిగేజ్ అభినందించారు.

రన్నింగ్‌కు వెళ్లిన వారిపై దాడి

చందానగర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): రన్నింగ్‌కు వెళ్లిన వారిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. చందానగర్ పీజేఆర్ స్టేడియానికి శనివారం సాయంత్రం ఆదిత్య, సతీష్‌బాబు రన్నింగ్ ప్రాక్టీస్ కోసం వెళ్లారు. రన్నింగ్ పూర్తి చేసుకుని స్టేడియం ముందు నిల్చున్నారు. ఆ సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి వారిని కొట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



సిండికేట్ బ్యాంకు కాలనీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఓల్డుబోయినపల్లిలోని సిండికేట్ బ్యాంక్ కాలనీ కమ్యూనిటీ హాల్‌ను స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి లక్ష్మారెడ్డి, డివిజన్ ఏఈ ఆశ, సీనియర్ నాయకుడు జంగయ్య, సయ్యద్ ఎజాజ్, ఉదయ్‌కుమార్, డివిజన్ సెక్రటరీ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే..

కూకట్‌పల్లి: నవగ్రహ దేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం మియాపూర్‌లోని నడిగడ్డ తండాలో కాలనీవాసులతో కలిసి తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు, మాజీ కార్పొరేటర్ రంగారావు, ఆలయ మాజీ చైర్మన్ తులసిరావు ఉన్నారు.

అగ్రసేన్ బ్యాంక్ ప్రారంభం..

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీలో అగ్రసేన్ బ్యాంక్ 10వ బ్రాంచిని ఎమ్మెల్యే కృష్ణారావు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో అగ్రసేన్ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వసంతనగర్‌లోని శివాలయ పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి

- రేపు ఢిల్లీలో మహాధర్నా
- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు యశ్వంత్ అంబేద్కర్



కమిటీ సభ్యులతో పార్టీ జాతీయ అధ్యక్షుడు యశ్వంత్ అంబేద్కర్, రాష్ట్ర అధ్యక్షుడు గాలి వినోద్‌కుమార్

పంజాగుట్ట, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా జరిగే అన్ని ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్ రావు అంబేద్కర్) జాతీయ అధ్యక్షుడు, అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్‌రావు యశ్వంత్ అంబేద్కర్ అన్నారు. ఈవీఎంలకు వ్యతిరేకంగా ఇండియా కూటమి, కలిసి వచ్చే పార్టీలతో కలిసి ఈ నెల 19న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహాధర్నా చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్‌ను, ఇతర కార్యవర్గాన్ని ప్రకటించి, వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైనార్టీల పక్షాన నిలబడే పార్టీ ఏదీ లేదని, ఒక్క తమ పార్టీ మాత్రమే వారి పక్షాన నిలబడి సమస్యలపై పోరాడుతుందన్నారు. దక్షిణాదిలో తమ పార్టీ అడుగుపెడుతోందని, తమిళనాడులో అక్కడ అధికారంలో ఉన్న పార్టీతోను, మిగతా రాష్ట్రాలలో తమతో కలిసి వచ్చే పార్టీలతో పనిచేస్తామని అన్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని, రాబోయే అన్ని ఎన్నికలలో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలలో రథయాత్ర, జీహెచ్ఎంసీలో పాదయాత్రలు చేపడుతామని గాలి వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గవ్వల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ముబాషీర్, డాక్టర్ అర్చన, దుర్గం లచ్చయ్య, కోశాధికారిగా మురళి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా డాక్టర్ వనజ, ఉద్యోగుల విభాగం అధ్యక్షుడిగా కె.మల్లయ్య, ముస్లిం వింగ్ అధ్యక్షుడిగా సయ్యద్ ఎజాజ్ హుస్సేన్, యూత్ వింగ్ అధ్యక్షుడిగా ఎండీ అక్బర్ అలీ తదితరులు నియమితులయ్యారు. వీరితో పాటు ఏడు జిల్లాలకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను నియమించారు. సమావేశంలో చంద్రకాంత్, దేవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ బోధనలు.. తరలివచ్చిన క్రైస్తవులు





పశ్చాత్తాపన సమావేశానికి హాజరైన క్రైస్తవులు.. మాట్లాడుతున్న రాజ్‌ప్రకాష్‌పాల్

ఎబర్కత్‌పుర, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): లార్డ్ చర్చ్ పాస్టర్ రాజ్‌ప్రకాష్ పాల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో పశ్చాత్తాప సమావేశాల పేరుతో నిర్వహించిన సభలు ఆదివారం ముగిశాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వేలాది మంది క్రైస్తవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్ రాజ్‌ప్రకాష్‌పాల్, సిస్టర్ జెస్సీ పాల్ క్రైస్తవులకు ఆత్మీయ బోధనలు అందించారు. క్రైస్తవులు ఆత్మీయ జీవితంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ధైర్యంతో యేసు క్రీస్తుపై నిరీక్షణతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం దేశానికి, రాష్ట్రానికి అన్ని విధాలుగా మంచి జరగాలని, ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు చేశారు.



ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు

'ఓటుచోరీ'కి మద్దతుగా ర్యాలీ

చాంద్రాయణగుట్ట, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ బిహార్‌లో చేపట్టిన "ఓటు చోరీ"కి సంఘీభావంగా ఆదివారం పాతబస్తీలో కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు చేతబూని లాల్‌దర్వాజలోని నెహ్రూ విగ్రహం నుంచి శాలిబండ క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ యాత్రకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతును ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో సీనియర్ నాయకులు ముజీబుల్లా షరీఫ్, మూసా ఖాసీం, కె.సురేశ్‌బాబు, తిరుపతి చంద్రశేఖర్, హైదర్ జాఫ్రీ, అస్లం షరీఫ్, మధు, నరసింహతో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇతర జిల్లాల ఆటోలను నిషేధించాలి

- సెట్విన్ సంస్థ మాజీ చైర్మన్ అలీఖాద్రీ

బర్కత్‌పుర, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): ఇతర జిల్లాల ఆటోలను గ్రేటర్ పరిధిలో పూర్తిగా నిషేధించాలని సెట్విన్ సంస్థ మాజీ చైర్మన్ మీర్ ఇనాయత్ అలీఖాద్రీ డిమాండ్ చేశారు. ఇతర జిల్లాల ఆటోల వల్ల గ్రేటర్‌లో ఉన్న ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఇప్పటికే 4 లక్షల ఆటోలు గ్రేటర్‌లో తిరుగుతున్నాయన్నారు. దీంతో గ్రేటర్‌లో ఉన్న 2 లక్షల ఆటో పర్మిట్ డ్రైవర్లు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఐఎల్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్ల సదస్సు నిర్వహించారు. నగరంలో మీటర్ చార్జీలను పెంచాలని, రాపిడో, ఉబర్, ఓలా బైక్‌లు, ఆటోలను నిషేధించాలని మీర్ ఇనాయత్ అలీఖాద్రీ డిమాండ్ చేశారు. ఆటోడ్రైవర్లకు రూ. 12 వేలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎల్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు అక్రమ్‌ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మజీద్, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, అస్రాఫ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి షేక్, సంయుక్త కార్యదర్శి మమ్మద్ మోహిన్, మహబూబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 35, వంకాయ 23, బెండకాయ 40, పచ్చిమిర్చి 40, బజ్జిమిర్చి 45, కాకరకాయ 23, బీరకాయ 35, క్యాబేజీ 15, బీన్స్ 55, క్యారెట్ 47, గోబిపువ్వు 21, దొండకాయ 23, చిక్కుడు కాయ 45, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 21, క్యాప్సికం 45, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 16, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 35, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడదుంప 35, గుమ్మడికాయ 30, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

బాలానగర్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): తండ్రితో పాటు బతుకుదెరువు కోసం బిహార్ నుంచి నగరానికి వచ్చిన ఓ యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన సంతోష్‌రామ్‌కు ముగ్గురు సంతానం కాగా చిన్న కొడుకు సూరజ్‌కుమార్(19)తో కలిసి నగరానికి వచ్చాడు. బాలానగర్ డివిజన్‌లోని గౌతమీనగర్‌లో ఓ గదిని అద్దెకు తీసుకుని నివాసముంటున్నారు. కాగా సూరజ్‌కుమార్ పదో తరగతి పూర్తి చేశాడు. పై చదువులు చదువుకోవాలని తండ్రి చెప్పినా వినలేదు. చదువంటే ఇష్టం లేదని, ఏదైనా పని చేస్తానని తండ్రితో చెప్పడంతో రెండు నెలల క్రితం నగరానికి తీసుకొచ్చాడు. ఏదైనా పనిలో పెడదామని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో పని ఉండటంతో సంతోష్‌రామ్ ఇటీవల బిహార్‌కు వెళ్లాడు. వచ్చేంత వరకు ఇంట్లో జాగ్రత్తగా ఉండాలని, తిరిగి వచ్చాక ఏదైనా పనిలో పెడతానని చెప్పాడు. బిహార్‌లో పని పూర్తి చేసుకున్న సంతోష్‌రామ్ శనివారం అర్ధరాత్రి నగరానికి చేరుకోగా కుమారుడు ఆత్మహత్యకు పాల్పడం చూసి కన్నీరు మున్నీరయ్యాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో బాలానగర్ ఎస్ఐ మహ్మద్ హాజీమియా కేసు నమోదు చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం సూరజ్ మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు విచారణలో ఉందని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని పోలీసులు చెప్పారు.

రిటైర్డ్ తహసీల్దార్ ఇంట్లో చోరీ కేసులో దర్యాప్తు ముమ్మరం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ తహసీల్దార్ ఇంట్లో చోరీ కేసులో దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. కేసు విచారణకు సంబంధించిన సీసీ ఫుటేజీలు లభించడంతో వాటి ద్వారా బాలానగర్ సీసీఎస్ పోలీసులు క్షేత్ర స్థాయిలో విచారణ చేస్తున్నారు. ఇంటికి సమీపానే అటవీ ప్రాంతం ఉండడం, సీసీ టీవీ ఫుటేజీలు లేకపోవడంతో విచారణ క్లిష్టంగా మారింది. అయినా ఇంటి చుట్టు పక్కల దొరికినా సీసీ టీవీ ఫుటేజీల ఆధారంగా దొంగలకు సంబంధించిన కొంత సమాచారాన్ని పోలీసులు రాబట్టారు. దాని ఆధారంగానే దర్యాప్తు చేస్తున్నారు. ఈ నెల 12న కేపీహెచ్‌బీ కాలనీ ఏడో ఫేజ్‌లోని రిటైర్డ్ తహసీల్దార్ నాగేశ్వరరావు ఇంట్లో దొంగలు పడిన విషయం తెలిసిందే. ఈ చోరీ కేసులో మొత్తం నలుగురు దొంగలు పాల్గొన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. వీరంతా ఉత్తర భారతదేశంలో బిహార్‌కు చెందిన వారిగా గుర్తించామని, త్వరలోనే దొంగలను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

రెండు ల్యాప్‌టాప్‌లు చోరీ

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని ఓ ఫ్లాట్‌లో గుర్తు తెలియని వ్యక్తులు రెండు ల్యాప్‌టాప్‌లు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళితే.. కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని సూర్యగాయత్రీ అపార్టుమెంట్‌లో శనివారం అర్ధరాత్రి 2 గంటలో సమయంలో దొంగలు చొరబడ్డారు. రెండు ఫ్లాట్ల తాళాలు పగులగొట్టారు. ఒక ఫ్లాట్‌లో ఉన్న రెండు ల్యాప్‌టాప్‌లు ఎత్తుకెళ్లారు. మరో ఫ్లాట్ తాళం పగలకపోవడంతో పక్కనే విండో గ్లాస్‌ను పగులగొట్టారు. శబ్దాలు విన్న కింది ఫ్లోర్ నివాసితులు, వాచ్‌మెన్ కేకలు వేయడంతో దొంగలు పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించారు. అపార్టుమెంట్‌కు సీసీ కెమెరాలు లేకపోవడంతో దొంగలను గుర్తించడం కష్టంగా మారింది. తాళం వేసిన ఇళ్లనే టార్గెట్ చేసిన దొంగల ముఠా కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

యువకుల మధ్య గొడవ.. ఒకరికి గాయాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో యువకుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్‌హెచ్‌ఓ రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీకి చెందిన సంజయ్, వినయ్ ఒక టీం, సంతోష్, ఆర్జీవీ మరో టీంగా ఉన్నారు. కేపీహెచ్‌బీలో శనివారం అర్ధరాత్రి సంజయ్, వినయ్‌పై బీర్ బాటిల్‌తో సంతోష్, ఆర్జీవీ దాడి చేశారు. ఈ ఘర్షణలో సంజయ్‌కు గాయాలయ్యాయి. గతంలో వీరి మధ్య గొడవలు ఉన్నాయని ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారి కంచర్ల శ్యాంసుందర్ వికారాబాద్‌లో 15 మంది పేదలకు ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సంపాదించిన దాంట్లో కొంత సమాజానికి ఖర్చు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీఎండీ రామకృష్ణ, డైరెక్టర్ సయ్యద్ నజాం తదితరులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి)


మురళీకృష్ణ దేవాలయంలో జరుగుతున్న వేడుకలు

ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఖైల్‌కాలనీ, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని మురళీకృష్ణస్వామి దేవాలయంలో మూడురోజుల పాటు జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆదివారం నిర్వహించిన పల్లకీ సేవ, నగర ఊరేగింపుతో ముగిశాయి. ఆదివారం గోకులాష్టమి సందర్భంగా స్వామివారి మూల విగ్రహాలకు 18నదీ జలాలు, 108 రకాల దివ్యసుగంధ ద్రవ్యాలతో విశేష మహాపంచామృతాభిషేకం నిర్వహించారు. యాగశాలలో జరిగిన సంతాన వేణుగోపాలస్వామి హోమంలో పెద్దసంఖ్యలో దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం ఉట్టి మహోత్సవం, వసంతోత్సవం, రుక్మిణీ సత్యభామ సమేత మురళీకృష్ణ స్వామి పల్లకీ సేవ, నగర ఊరేగింపు కన్నుల పండువగా జరిగాయి. ఊంజల్ సేవ, ప్రబంధ పారాయణం, ఆరాధన, వేద పారాయణం, వేదస్వస్తితో ఉత్సవాలు ముగిశాయి.


క్రిస్టియన్ శ్మశాన వాటికను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

శ్మశానవాటికలో సుందరీకరణ పనుల పరిశీలన

హైదర్‌నగర్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని హిందూ, క్రిస్టియన్ శ్మశాన వాటికలను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. క్రిస్టియన్ శ్మశాన వాటికలో చెట్లు నాటి సుందరీకరించాలని యూబీడీ అధికారులకు సూచించారు. హిందూ శ్మశాన వాటికలో నిర్మిస్తున్న బర్నింగ్ ప్లాట్‌ఫాం, సిట్టింగ్ గ్యాలరీ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. వాచ్‌మెన్ రూం, ఇతర నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో పి.ఇజ్రాయిల్, ఎం.సత్యరాజు, ఎం.దేవదాస్, సుమన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, యూబీడీ సూపర్‌వైజర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.


డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న ఎర్రబెల్లి సతీష్‌రావు

డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి

హైదర్‌నగర్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ వాంబేకాలనీలో డ్రైనేజీ పైపులైను పగిలిపోయిందని, డ్రైనేజీనీరు ఇళ్లలోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు అన్నారు. ఆదివారం ఆయన వాంబే కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రజా సమస్యలు పట్టించుకునే సమయం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికార యంత్రాగం స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేకుంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు, నర్సింహ, అరవింద్, మున్నీర్, రవి, స్వామి, సాగర్ పాల్గొన్నారు.

రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా అనిల్‌గౌడ్


అనిల్‌గౌడ్

మియాపూర్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన మూల అనిల్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అర్బన్‌లో పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానన్నారు.


కల్యాణి దుర్గాప్రసాద్‌కు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు, కార్యకర్తలు

రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శిగా కల్యాణి దుర్గాప్రసాద్

హైదర్‌నగర్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు కల్యాణి దుర్గాప్రసాద్ రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా వివిధ హోదాల్లో పార్టీకి, ప్రజలకు సేవలు అందించానని. పార్టీ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. తనకు బాధ్యలు అప్పగించిన పార్టీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన దుర్గాప్రసాద్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

రన్నింగ్ ప్రాక్టీస్‌కు వెళ్లిన వారిపై గుర్తుతెలియని వ్యక్తుల దాడి

చందానగర్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): క్రీడాకారులపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ పీజేఆర్ స్టేడియానికి శనివారం సాయంత్రం కె.ఆధిత్య, సతీష్‌బాబు రన్నింగ్ ప్రాక్టీస్ కోసం వెళ్లారు. రన్నింగ్ పూర్తి చేసుకుని స్టేడియం ముందు నిల్చొన్నారు. ఆ సమయంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి వారిని కొట్టారు. అనంతరం వారు బైక్‌పై ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నించగా అడ్డుకుని ముఖంపై దాడి చేశారు. కొట్టిన వ్యక్తులు ఫోన్ చేయగా మరో ఆరుగురు వచ్చి ఇది శాంతినగర్ గడ్డ అని, మీరు గచ్చిబౌలి స్టేడియానికి వెళ్లి ప్రాక్టీస్ చేసుకోండి అంటూ దాడి చేశారని చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యర్థాలతో ఇబ్బందులు

- నిర్మాణ పనుల అనంతరం రోడ్ల పక్కనే డంప్ చేస్తున్న కాంట్రాక్టర్లు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- తొలగించేలా ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి


ఎంబిజీ కాలనీలో రోడ్ల పక్కన పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలు

ఖైల్‌కాలనీ, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): ఎంబిజీ కాలనీలో అభివృద్ధి కోసం జరుగుతున్న నిర్మాణాలు ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, నిర్మాణాల కోసం చేపట్టిన తవ్వకాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. జీహెచ్‌ఎంసీ అధికారుల ప్రణాళిక లోపం, సిబ్బంది నిర్లక్ష్యం వెరసి కాలనీవాసులు నూతన రోడ్ల నిర్మాణంపై సంతోషించాలో లేదా పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలపై విచారించాలో అర్థం కావడం లేదు. రోడ్ల నిర్మాణాలపై ముందస్తుగా ప్రణాళికలు రూపొందించి పనులను ప్రారంభించాల్సిన జీహెచ్‌ఎంసీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా, పనులను హడావిడిగా ప్రారంభిస్తుండడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. హంగు ఆర్భాటాల మధ్య నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు తదనంతరం జరుగుతున్న పనులను పర్యవేక్షించకపోవడం, సంబంధిత అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకుంటుండడంతో నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు అంటున్నారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు..

భారతీనగర్ డివిజన్ పరిధిలోని భెల్ ఎంబిజీకాలనీ ఫేజ్-1లో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు కాలనీవాసులకు ఇబ్బంది కరంగా మారాయి. రోడ్ల నిర్మాణం కోసం జరిపిన తవ్వకాల వ్యర్థాలను తొలగించాల్సిన కాంట్రాక్టర్లు నిర్మాణ ప్రదేశాల్లో, కాలనీలోని ప్రధాన రోడ్డుకి ఇరువైపులా వేసి చేతులు దులుపుకున్నారు. భారీ రాళ్లు, బండలు, వ్యర్థాలు వేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిసి కూడా ఇలా వేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ వ్యర్థాల కింద పాములు, విషకీటకాలు చేరుతున్నాయి. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారులకు ఆనుకుని వ్యర్థాలు వేస్తుండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనులను హడావిడిగా ప్రారంభించి, పూర్తి చేయడంపైనే దృష్టి సారిస్తున్న ప్రజాప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్మాణ వ్యర్థాలతో నిండుతున్న రహదారులపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.


ఎంబిజీ కాలనీలోని ఓ రోడ్డు పక్కన పేరుకుపోయిన వ్యర్థాలు

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


పార్కు ప్రారంభోత్సవంతో పాటు సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు

మియాపూర్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ మయూరీనగర్‌లో సోమవారం రూ.3.61 కోట్ల వ్యయంతో చేపట్టిన పార్కు ప్రారంభోత్సవంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. మల్టీ జనరేషనల్ పార్కును సకల సౌకర్యాలతో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మయూరీనగర్ పరిసర ప్రాంతాల వారికి ఈ పార్కు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కాలనీలో చెట్లు పెంచడానికి కాలనీ అసోసియేషన్ సభ్యులు ముందుకు రావాలని ఆయన సూచించారు.

అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేస్తాం

- పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తాం
- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు యశ్వంత్ అంబేద్కర్



కమిటీ సభ్యులతో పార్టీ జాతీయ అధ్యక్షుడు యశ్వంత్ అంబేద్కర్, రాష్ట్ర అధ్యక్షుడు గాలి వినోద్‌కుమార్

పంజాగుట్ట, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా జరిగే అన్ని ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్ రావు అంబేడ్కర్) జాతీయ అధ్యక్షుడు, అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్‌రావు యశ్వంత్ అంబేద్కర్ అన్నారు. ఈవీఎంలకు వ్యతిరేకంగా ఇండియా కూటమి, కలిసి వచ్చే పార్టీలతో కలిసి ఈ నెల 19న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహాధర్నా చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్‌ను, ఇతర కార్యవర్గాన్ని ప్రకటించి, వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైనార్టీల పక్షాన నిలబడే పార్టీ ఏదీ లేదని, ఒక్క తమ పార్టీ మాత్రమే వారి పక్షాన నిలబడి సమస్యలపై పోరాడుతుందన్నారు. దక్షిణాదిలో తమ పార్టీ అడుగుపెడుతోందని, తమిళనాడులో అక్కడ అధికారంలో ఉన్న పార్టీతోను, మిగతా రాష్ట్రాలలో తమతో కలిసి వచ్చే పార్టీలతో పనిచేస్తామని అన్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని, రాబోయే అన్ని ఎన్నికలలో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలలో రథయాత్ర, జీహెచ్‌ఎంసీలో పాదయాత్రలు చేపడుతామని గాలి వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గవ్వల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ముబాషీర్, డాక్టర్ అర్చన, దుర్గం లచ్చయ్య, కోశాధికారిగా మురళి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా డాక్టర్ వనజ, ఉద్యోగుల విభాగం అధ్యక్షుడిగా కె.మల్లయ్య, ముస్లిం వింగ్ అధ్యక్షుడిగా సయ్యద్ ఎజాజ్ హుస్సేన్, యూత్ వింగ్ అధ్యక్షుడిగా ఎండీ అక్బర్ అలీ తదితరులు నియమితులయ్యారు. వీరితో పాటు ఏడు జిల్లాలకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను నియమించారు. ఈ సమావేశంలో పార్టీ తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి డాక్టర్ చంద్ర కాంత్, ఏపీ అధ్యక్షుడు యు.దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ బోధనలు.. తరలివచ్చిన క్రైస్తవులు



ఎల్‌బీ స్టేడియంలో జరిగిన సభకు హాజరైన క్రైస్తవులు.. మాట్లాడుతున్న రాజ్‌ప్రకాష్‌పాల్

బర్కత్‌పుర, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): లార్డ్ చర్చ్ పాస్టర్ రాజ్‌ప్రకాష్ పాల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో పశ్చాత్తాప సమావేశాల పేరుతో నిర్వహించిన సభలు ఆదివారం ముగిశాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి మూడు రోజుల పాటు వేలాది మంది క్రైస్తవులు హాజరయ్యారు. ఈసందర్భంగా పాస్టర్ రాజ్‌ప్రకాష్‌పాల్, సిస్టర్ జెస్సీ పాల్ క్రైస్తవులకు ఆత్మీయ బోధనలు అందించారు. క్రైస్తవులు ఆత్మీయ జీవితంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ధైర్యంతో యేసు క్రీస్తుపై నిరీక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఈసందర్భంగా దేశానికి, రాష్ట్రానికి అన్ని విధాలుగా మంచి జరగాలని, ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు చేశారు.


ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు

'ఓటుచోరీ'కి మద్దతుగా ర్యాలీ

చాంద్రాయణగుట్ట, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ బిహార్‌లో చేపట్టిన "ఓటు చోరీ"కి సంఘీభావంగా ఆదివారం పాతబస్తీలో కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు చేతబూని లాల్‌దర్వాజలోని నెహ్రూ విగ్రహం నుంచి శాలిబండ క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ యాత్రకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతును ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో సీనియర్ నాయకులు ముజీబుల్లా షరీఫ్, మూసా ఖాసీం, కె.సురేశ్‌బాబు, తిరుపతి చంద్రశేఖర్, హైదర్ జాఫ్రీ, అస్లం షరీఫ్, మధు, నరసింహతో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రెండు ల్యాప్‌టాప్‌లు చోరీ

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లోని ఓ ప్లాట్‌లో గుర్తు తెలియని వ్యక్తులు రెండు ల్యాప్‌టాప్‌లు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళితే.. కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని సూర్యగాయత్రీ అపార్టుమెంట్‌లో శనివారం అర్ధరాత్రి 2 గంటలో సమయంలో దొంగలు చొరబడ్డారు. రెండు ప్లాట్ల తాళాలు పగులగొట్టారు. ఒక ప్లాట్‌లో ఉన్న రెండు ల్యాప్‌టాప్‌లు ఎత్తుకెళ్లారు. మరో ప్లాట్ తాళం పగలకపోవడంతో పక్కనే విండో గ్లాస్‌ను పగులగొట్టారు. శబ్దాలు విన్న కింది ఫ్లోర్ నివాసితులు, వాచ్‌మెన్ కేకలు వేయడంతో దొంగలు పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించారు. అపార్టుమెంట్‌కు సీసీ కెమెరాలు లేకపోవడంతో దొంగలను గుర్తించడం కష్టంగా మారింది. తాళం వేసిన ఇళ్లనే టార్గెట్ చేసిన దొంగల ముఠా కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఉత్సాహంగా చేనేత 3కే రన్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): చేనేత వస్త్రాలను ధరించాలని కోరుతూ ఆదివారం జేఎన్‌టీయూ టూ మలేషియన్ టౌన్‌షిప్ వరకు నిర్వహించిన 3కే రన్ ఉత్సాహంగా సాగింది. 3కే రన్‌లో పాల్గొన్న వారిని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, జనసేన ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, ఎస్సై శ్రీలతారెడ్డిలు అభినందించారు. చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలను ఆర్థికంగా ఆదుకుందామని వారు సూచించారు.


శిబిరానికి ఎంపికైన క్రీడాకారులు

'వోక్సెన్'లో బాస్కెట్‌బాల్ శిక్షణ శిబిరం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ చాంపియన్‌షిప్ కోసం తెలంగాణ యువ క్రీడాకారులను సన్నద్ధం చేసేందుకు నగరంలోని వోక్సెన్ విశ్వవిద్యాలయంలో బాస్కెట్‌బాల్ రాష్ట్ర స్థాయి శిక్షణా శిబిరాన్ని తెలంగాణ బాస్కెట్‌బాల్ సంఘం (టీబీఏ) నిర్వహిస్తోంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ శిబిరాన్ని నిర్వహించనున్నట్టు టీబీఏ కార్యదర్శి పృథీశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ట్రయల్స్‌లో ప్రతిభావంతులైన 25 మంది అమ్మాయిలు, 24 మంది అబ్బాయిలను శిబిరానికి ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులను వోక్సెన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ రౌల్ వి.రోడ్రిగేజ్ అభినందించారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

బాలానగర్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): తండ్రితో పాటు బతుకుదెరువు కోసం బిహార్ నుంచి నగరానికి వచ్చిన ఓ యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన సంతోష్‌రామ్‌కు ముగ్గురు సంతానం కాగా చిన్న కొడుకు సూరజ్‌కుమార్(19)తో కలిసి నగరానికి వచ్చాడు. బాలానగర్ డివిజన్‌లోని గౌతమీనగర్‌లో ఓ గదిని అద్దెకు తీసుకుని నివాసముంటున్నారు. కాగా సూరజ్‌కుమార్ పదో తరగతి పూర్తి చేశాడు. పై చదువులు చదువుకోవాలని తండ్రి చెప్పినా వినలేదు. చదువంటే ఇష్టం లేదని, ఏదైనా పని చేస్తానని తండ్రితో చెప్పడంతో రెండు నెలల క్రితం నగరానికి తీసుకొచ్చాడు. ఏదైనా పనిలో పెడదామని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో పని ఉండటంతో సంతోష్‌రామ్ ఇటీవల బిహార్‌కు వెళ్లాడు. వచ్చేంత వరకు ఇంట్లో జాగ్రత్తగా ఉండాలని, తిరిగి వచ్చాక ఏదైనా పనిలో పెడతానని చెప్పాడు. బిహార్‌లో పని పూర్తి చేసుకున్న సంతోష్‌రామ్ శనివారం అర్ధరాత్రి నగరానికి చేరుకోగా కుమారుడు ఆత్మహత్యకు పాల్పడం చూసి కన్నీరు మున్నీరయ్యాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో బాలానగర్ ఎస్‌ఐ మహ్మద్ హాజీమియా కేసు నమోదు చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం సూరజ్ మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు విచారణలో ఉందని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని పోలీసులు చెప్పారు.


మాట్లాడుతున్న సెట్విన్ సంస్థ మాజీ చైర్మన్ మీర్ ఇనాయత్ అలీఖాద్రీ

ఇతర జిల్లాల ఆటోలను నిషేధించాలి

- సెట్విన్ సంస్థ మాజీ చైర్మన్ మీర్ ఇనాయత్ అలీఖాద్రీ

బర్కత్‌పుర, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): ఇతర జిల్లాల ఆటోలను గ్రేటర్ పరిధిలో పూర్తిగా నిషేధించాలని సెట్విన్ సంస్థ మాజీ చైర్మన్ మీర్ ఇనాయత్ అలీ ఖాద్రీ డిమాండ్ చేశారు. ఇతర జిల్లాల ఆటోల వల్ల గ్రేటర్‌లో ఉన్న ఆటోడ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన 4 లక్షల ఆటోలు ఇప్పటికే గ్రేటర్‌లో తిరుగుతున్నాయన్నారు. దీంతో గ్రేటర్‌లో ఉన్న 2 లక్షల ఆటో పర్మిట్ డ్రైవర్లు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఐఎల్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్ల సదస్సు నిర్వహించారు. నగరంలో మీటర్ చార్జీలను పెంచాలని, రాపిడో, ఉబర్, ఓలా బైక్‌లు, ఆటోలను నిషేధించాలని మీర్ ఇనామత్ అలీఖాద్రీ డిమాండ్ చేశారు. ఆటోడ్రైవర్లకు రూ. 12 వేలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఐఎల్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు అక్రమ్‌ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మజీద్, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, అస్రాఫ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి షేక్, సంయుక్త కార్యదర్శి మమ్మద్ మోహిన్, మహబూబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


సతీశ్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్‌రెడ్డి

రేపు సీపీఐ రాష్ట్ర మహాసభలు ప్రారంభం

- పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 19న గాజులరామారం మహారాజ ఫంక్షన్ హాల్‌లో సీపీఐ రాష్ట్ర మహాసభలు ప్రారంభమవుతాయని, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి కోరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి నివాసానికి చాడ వెంకట్‌రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ మహాసభలకు హాజరు కావాలని ఆహ్వానించారు. సీపీఐ మహాసభల్లో వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ ఉంటుందని చాడ వెంకట్‌రెడ్డి అన్నారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారమెప్పుడో?

- ఇంజనీరింగ్, జలమండలి అధికారుల సమన్వయ లోపం
- పద్మానగర్ రింగులో పారుతున్న మురుగు
- కాలనీవాసుల అవస్థలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) ఇంజనీరింగ్, జలమండలి శాఖల మధ్య సమన్వయ లోపం కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రజలకు శాపంగా మారనుంది. లక్షలాది రూపాయలు వెచ్చించి పూర్తి చేసిన అభివృద్ధి పనులు పనికి రాకుండా పోయే అవకాశముంది. వివరాల్లోకి వెళ్తే... కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని అతిపెద్ద కాలనీగా ఉన్న పద్మానగర్ ఫేజ్-2 కాలనీలో సుమారు 600కు ప్లాట్లు ఉన్నాయి. వీటిలో 98 శాతం ప్లాట్లలో ఇళ్లు కట్టుకుని ఉంటున్నారు. ఇక్కడ జీ+1 నిర్మాణాలకు మాత్రమే అనుమతి ఉండగా, కొందరు ప్రజాప్రతినిధుల పరపతి, అధికారుల అండతో అనుమతుల్లేకుండా ఐదంతస్తుల వరకు భవనాలు నిర్మించుకున్నారు. నిబంధనల ప్రకారం ఇక్కడ తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించారు.



శివలింగ, శివగంగ అపార్ట్‌మెంట్ రోడ్డులో...

- అయితే, కొందరు భవన యజమానులు అనుమతులకు మించి నిర్మాణాలు చేపట్టి అద్దెలకు ఇస్తున్నారు. ఒక్కో ప్లాటులో రెండు, మూడు కుటుంబాలు ఉండాల్సి ఉండగా, అపార్ట్‌మెంట్లు కట్టడంతో ఒక్కోదాంట్లో పది కుటుంబాలు నివసిస్తున్నాయి. దీంతో తక్కువ సామర్థ్యంతో కట్టించిన డ్రైనేజీ పైప్‌లైన్ సరిపోవడంలేదు. దీంతో ఈ కాలనీలో నెలల తరబడి డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు పొంగి పొర్లడం, రోడ్లపై పారుతుండటంతో దుర్గంధం, దుర్వాసనతో అనారోగ్యానికి గురవుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

రోడ్లు ధ్వంసమయ్యే అవకాశం..

ఇలా ఉండగా, పద్మానగర్ రింగురోడ్డు దక్షిణం వైపు గల శ్రీలక్ష్మీగణపతి అపార్ట్‌మెంట్, మల్లారెడ్డి, బిల్డింగ్, తెలంగాణ తల్లి విగ్రహం వైపు రోడ్డులో మ్యాన్‌హోళ్ల నుంచి నిత్యం మురుగునీరు లీకేజీ అవుతోంది. అదే విధంగా బాపూనగర్ శివాలయం వైపు వెళ్లే రోడ్డులో శివలింగ, శివగంగ అపార్ట్‌మెంట్ రోడ్డులోనూ మురుగునీరు పారుతోంది. లీకేజీల వల్ల దుర్వాసన రావడమే కాకుండా.. ఇటీవల వేసి సీసీ రోడ్లు శిథిలమయ్యే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



పద్మానగర్ రింగురోడ్డులో ఇదీ పరిస్థితి



పద్మానగర్ రింగు రోడ్డు దక్షిణం వైపు మ్యాన్‌హోల్ నుంచి లీకవుతున్న మురుగు

నెలల తరబడి సమస్య ఉన్నా లెక్కలేదు



పద్మానగర్ రింగురోడ్డు పరిసరాల్లోని అంతర్గత రహదారుల్లో నిత్యం మురుగునీరు పారుతోంది. నెలల తరబడి సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదు. ఎవరినైనా చిరునామా అడిగితే మురుగునీరు పారుతుంది కదా.. ఆ రోడ్డులోనే మీ ఇళ్లు ఉంది అని చెప్తున్నారంటే.. అధికారుల పని తీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

- దూదిమెట్ల కృష్ణాయాదవ్, న్యాయవాది

మరమ్మతులు చేయిస్తాం..

ఈవిషయంపై జలమండలి అధికారి మాధవిని వివరణ కోరగా... పద్మానగర్‌లో ఉన్న డ్రైనేజీ లీకేజీలను పరిశీలిస్తామన్నారు. అక్కడ నిత్య ఎదురవుతున్న సమస్యను గ్రౌండ్ లెవెల్‌లో పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.

- జలమండలి అధికారి మాధవి



పైప్‌లైన్ వేసిన ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మిస్తున్న దృశ్యం

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

● సీసీ రోడ్డు వేయించిన అధికారులు

(ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్)

కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : చింతల్ డివిజన్‌లోని శివనగర్ నుంచి చంద్రానగర్ వరకు వరద నీరు నిలిచి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుండటంతో నీటి తరలింపు కోసం పైప్ లైన్ వేయించారు. ఈ పని పూర్తయ్యాక రోడ్డుకు ప్యాచ్ వర్క్ చేయించకపోవడంతో ఇటీవల మళ్లీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ నేపథ్యంలో 'కిలో మీటర్ దూరం... అరగంట ప్రయాణం' అనే శీర్షికన ఆంధ్రజ్యోతి ఈనెల 16న కథనాన్ని ప్రచురించింది. దీనికి స్పందించిన జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ ఆదివారం సంబంధిత అధికారులతో చర్చించి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం సహకరించిన ఆంధ్రజ్యోతికి స్థానికులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్ గుంత

ఇలా తవ్వి వదిలేస్తే ఎలా?

కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : డివిజన్ పరిధిలోని పద్మానగర్ నుంచి ఎంఎస్‌రెడ్డినగర్ వెళ్లే రహదారిపై భారీ వాహనాలు వెళ్లడంతో మ్యాన్‌హోల్ శిథిలమైంది. మరమ్మతులు చేయించేందుకు మ్యాన్‌హోల్ వద్ద గుంతను తవ్వించిన అధికారులు నిర్మాణ సామగ్రిని కూడా తీసుకొచ్చారు. అయితే, మరమ్మతులు పూర్తి చేయకుండా అలాగే వదిలేశారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా ఉదయం, సాయంత్రం సమయంలో రద్దీ అధికంగా ఉండటంతో వాహనదారులు ఆ గుంతలో పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని, తక్షణమే మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



మొన్న: రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు



నేడు: బోర్డును మాయం చేసిన కబ్జాదారులు

ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు మాయం!

● నాటిన 24 గంటల్లోనే తొలగించిన కబ్జాదారులు

దుండిగల్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలోని సర్వే నంబర్ 346 రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు ప్రభుత్వం కేటాయించిన స్థలం కొంత కాలంగా ఆక్రమణలకు గురవుతోంది. ఈ విషయంపై ప్రజల నుంచి పలు ఫిర్యాదు రావడంతో స్పందించిన రెవెన్యూ అధికారులు ఈనెల 14వ తేదీ సాయంత్రం సదరు స్థలంలో ఇది ప్రభుత్వ స్థలం అంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. బోర్డు ఏర్పాటు చేసిన 24 గంటలు గడిచిందో.. లేదో కబ్జాదారులు దానిని తొలగించారు. ఎవరు తొలగించారు, ఏమిటనేది అధికారులు గుర్తించి చర్యలు తీసుకుంటారా.. లేదా..? అనేది తెలియడం లేదు. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ ప్రభుత్వ భూమిపై కన్నేసిన కొందరు కబ్జాదారులు ఇప్పటికే కబళించేశారు. కైసర్‌నగర్, దేవేందర్‌నగర్ ప్రాంతాల్లో గతంలో రెవెన్యూ అధికారులు కబ్జాదారులను గుర్తించి వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయించారు. ఒకపక్క ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తుండగా, మరో పక్క కబ్జాదారులు బరితెగించి బోర్డును మాయం చేస్తున్నారు. ఇలాంటి వారిని అధికారులు గుర్తించి కేసులు నమోదు చేస్తే బాగుంటుందని స్థానికులు రెవెన్యూ ఉన్నతాధికారులను కోరుతున్నారు.



కమిటీ సభ్యులతో పార్టీ జాతీయ అధ్యక్షుడు యశ్వంత్ అంబేద్కర్, రాష్ట్ర అధ్యక్షుడు గాలి వినోద్‌కుమార్

అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేస్తాం

● రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు యశ్వంత్ అంబేద్కర్

పంజాగుట్ట, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా జరిగే అన్ని ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్‌రావు అంబేద్కర్) జాతీయ అధ్యక్షుడు, అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్‌రావు యశ్వంత్ అంబేద్కర్ అన్నారు. ఈవీఎంలకు వ్యతిరేకంగా ఇండియా కూటమి, కలిసి వచ్చే పార్టీలతో కలిసి ఈ నెల 19న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహాధర్నా చేపడుతున్నామన్నారు.. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్‌ను, ఇతర కార్యవర్గాన్ని ప్రకటించి, వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ, మైనార్టీల పక్షాన నిలబడే పార్టీ ఏదీ లేదని, తమ పార్టీ మాత్రమే వారి పక్షాన నిలబడి సమస్యలపై పోరాడుతుందన్నారు. దక్షిణాదిలో తమ పార్టీ అడుగుపెడుతోందని, తమిళనాడులో అక్కడ అధికారంలో ఉన్న పార్టీతోను, మిగతా రాష్ట్రాలలో తమతో కలిసి వచ్చే పార్టీలతో పనిచేస్తామన్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని, రాబోయే అన్ని ఎన్నికలలో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలలో రథయాత్ర, జీహెచ్‌ఎంసీలో పాదయాత్రలు చేపడుతామని గాలి వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గవ్వల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ముబాషీర్, డాక్టర్ అర్చన, దుర్గం లచ్చయ్య, కోశాధికారిగా మురళి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా డాక్టర్ వనజ, ఉద్యోగుల విభాగం అధ్యక్షుడిగా కె.మల్లయ్య, ముస్లిం వింగ్ అధ్యక్షుడిగా సయ్యద్ ఎజాజ్ హుస్సేన్, యూత్ వింగ్ అధ్యక్షుడిగా ఎండీ అక్బర్ అలీ తదితరులు నియమితులయ్యారు. వీరితో పాటు ఏడు జిల్లాలకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను నియమించారు.

గుట్టలుగా పేరుకుపోయిన చెత్త



అంబేద్కర్‌నగర్ రోడ్డులో చెత్త కుప్పలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ అంబేద్కర్‌నగర్‌లోని జానీ హోటల్ సమీపంలో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా మారింది. చెత్తకుప్పలు గుట్టలుగా పేరుకుపోయి రోడ్డంతా చెల్లాచెదురుగా పడిపోయింది. వర్షాలు కురు స్తుండటంతో కుళ్లిపోయి దుర్గం ధం వస్తోందని, దోమలు వృద్ధి చెందుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే ఈ చెత్త కుప్పలను తరలించాలని వారు కోరుతున్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

గాజులరామారం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): బహుజన చక్రవర్తి, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఆదివారం గాజులరామారం డివిజన్ దేవేందర్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. నూతన గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్నగౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పటేల్‌గారి గోపాల్ గౌడ్, సంఘం సభ్యులు వెండి రవి, ప్రభాకర్ గౌడ్, రవికుమార్‌గౌడ్, సత్యప్రకాష్‌గౌడ్, బాలరాజు గౌడ్, ఉపేందర్ గౌడ్, రమేష్‌బాబుగౌడ్, శివరాజ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తదితరులు



పట్టాలు అందుకున్న ఆనందంలో విద్యార్థుల కేరింతలు

చదువు డిగ్రీలకే పరిమితం కాకూడదు

● ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. బాలకృష్ణారెడ్డి

నిజాంపేట, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లిలోని బీవీఆర్ ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల 10వ పట్టభద్రుల వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.వి. బాలకృష్ణారెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, చదువు అనేది కేవలం డిగ్రీ సాధనకే పరిమితం కాకుండా ఆలోచనా విధానం, సమాజానికి సేవ చేయలగల దృక్పథాన్ని కూడా పెంపొందించాలని సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ కేవీ విష్ణురాజు మాట్లాడుతూ, పట్టా అనేది అంతిమ గమ్యం కాదని, కొత్త ప్రయాణానికి ఆరంభమని అన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజం కోసం వినియోగించాలన్నారు. కార్యక్రమంలో వేదిక్ రిక్రూట్‌మెంట్ అక్రిడిటేషన్ డైరెక్టర్ బి.రవీంద్ర బాబు విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేసి చదువులో ప్రతిభ కనబర్చిన వారికి మెడల్స్ అందజేశారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

బాలానగర్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): తండ్రితో పాటు బతుకుదెరువు కోసం బిహార్ నుంచి నగరానికి వచ్చిన ఓ యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన సంతోష్‌రామ్‌కు ముగ్గురు సంతానం కాగా చిన్న కొడుకు సూరజ్‌కుమార్(19)తో కలిసి నగరానికి వచ్చాడు. బాలానగర్ డివిజన్‌లోని గౌతమీనగర్‌లో ఓ గదిని అద్దెకు తీసుకుని నివాసముంటున్నారు. కాగా సూరజ్‌కుమార్ పదో తరగతి పూర్తి చేశాడు. చదువంటే ఇష్టం లేదని, ఏదైనా పని చేస్తానని తండ్రితో చెప్పడంతో రెండు నెలల క్రితం నగరానికి తీసుకొచ్చాడు. ఏదైనా పనిలో పెడదామని నిర్ణయించుకున్నాడు. సంతోష్‌రామ్ ఓ పని నిమిత్తం ఇటీవల బిహార్‌కు వెళ్లి శనివారం అర్ధరాత్రి నగరానికి తిరిగి వచ్చే సరికి కుమారుడు సూరజ్‌కుమార్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో బాలానగర్ ఎస్ఐ మహ్మద్ హాజీమియా కేసు నమోదు చేసుకున్నారు.

'ఓటుచోరీ'కి మద్దతుగా ర్యాలీ

చాంద్రాయణగుట్ట, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ బిహార్‌లో చేపట్టిన "ఓటు చోరీ"కి సంఘీభావంగా ఆదివారం పాతబస్తీలో కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు చేతబూని లాల్‌దర్వాజలోని నెహ్రూ విగ్రహం నుంచి శాలిబండ క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీనియర్ నాయకులు ముజీబుల్లా షరీఫ్, మూసా ఖాసీం, కె.సురేశ్‌బాబు, తిరుపతి చంద్రశేఖర్, హైదర్ జాఫ్రీ, అస్లం షరీఫ్, మధు, నరసింహతో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్సీ

దుండిగల్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన పార్టీ శ్రేణులు, ప్రజలు శనివారం శంభీపూర్‌లోని కార్యాలయంలో ఎమ్మెల్సీని కలిసి తమ ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ రాజు మాట్లాడుతూ, ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆత్మీయ బోధనలు.. తరలివచ్చిన క్రైస్తవులు





పశ్చాత్తాప సమావేశానికి హాజరైన క్రైస్తవులు.. మాట్లాడుతున్న రాజ్‌ప్రకాష్‌పాల్

బర్కత్‌పుర, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): లార్డ్ చర్చ్ పాస్టర్ రాజ్‌ప్రకాష్ పాల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో పశ్చాత్తాప సమావేశాల పేరుతో నిర్వహించిన సభలు ఆదివారం ముగిశాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి మూడు రోజుల పాటు వేలాది మంది క్రైస్తవులు హాజరయ్యారు. ఈసందర్భంగా పాస్టర్ రాజ్‌ప్రకాష్ పాల్, సిస్టర్ జెస్సీ పాల్ క్రైస్తవులకు ఆత్మీయ బోధనలు అందించారు. క్రైస్తవులు ఆత్మీయ జీవితంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ధైర్యంతో యేసు క్రీస్తుపై నిరీక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఈసందర్భంగా దేశానికి, రాష్ట్రానికి అన్ని విధాలుగా మంచి జరగాలని, ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు చేశారు.



కేఎం పాండు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు

మాజీ మున్సిపల్ చైర్మన్ కేఎం పాండుకు ఘన నివాళి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తండ్రి, మాజీ మున్సిపల్ చైర్మన్ కేఎం పాండు జయంతి వేడుకలు చింతల్‌లో శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక కార్పొరేటర్ కూన గౌరీష్‌పారిజాత ఆధ్వర్యంలో చింతల్ ప్రధాన రహదారిలోని కేఎం పాండు విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు, డివిజన్ల అధ్యక్షులు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో..

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : మాజీ మున్సిపల్ చైర్మన్ కేఎం పాండు జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్‌లోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ఆయన విగ్రహానికి సీనియర్ సిటిజన్స్ తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ సభ్యులు ఠాగూర్ రాజేందర్‌సింగ్‌తో పాటు బల్వంత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మల్లేశం, మురళీగౌడ్, నరహరిగౌడ్, ఎ.నగేష్ , డాక్టర్ గోపాల్‌కృష్ణ, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సాయుధ పోరాట వీరుల ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి

సీపీఐ త్యాగాలు వెలకట్టలేనివి: చాడ

గాజులరామారం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 20 నుంచి 22 వరకు గాజుల రామారంలో జరగనున్నాయి. సభ ఏర్పాట్లను ఆదివారం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి పరిశీలించారు. మహాసభల్లో ఏర్పాటు చేయబోయే తెలంగాణ సాయిదా పోరాట వీరుల ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, సీపీఐ త్యాగాలు వెలకట్టలేనివని, గత చరిత్ర నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని అడ్డుకోవాలంటే ఇలాంటివి అవసరమని, వీటి ద్వారా ప్రజలకు నిజం తెలుస్తుందన్నారు. ప్రభుత్వాలు అవలభిస్తున్న విధానాలపై చర్చించి, భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకొని పార్టీని బలోపేతం చేసుకోవడానికి ఈ మహాసభలు ఉపయోగపడతాయని చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు యూసుఫ్, స్వామి, ఏసురత్నం, ఉమామహేష్, అనిల్, శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేష్, ప్రవీణ్, దుర్గయ్య తదితరులు ఉన్నారు.



శిబిరానికి ఎంపికైన క్రీడాకారులు

'వోక్సెన్'లో బాస్కెట్‌బాల్ శిక్షణ శిబిరం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ చాంపియన్‌షిప్ కోసం తెలంగాణ యువ క్రీడాకారులను సన్నద్ధం చేసేందుకు నగరంలోని వోక్సెన్ విశ్వవిద్యాలయంలో బాస్కెట్‌బాల్ రాష్ట్ర స్థాయి శిక్షణా శిబిరాన్ని తెలంగాణ బాస్కెట్‌బాల్ సంఘం (టీబీఏ) నిర్వహిస్తోంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు టీబీఏ కార్యదర్శి పృథీశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ట్రయల్స్‌లో ప్రతిభావంతులైన 25 మంది అమ్మాయిలు, 24 మంది అబ్బాయిలను శిబిరానికి ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులను వోక్సెన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ రౌల్ వి.రోడ్రిగేజ్ అభినందించారు.

'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోండి: డీసీ

కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ (డీసీ) మల్లారెడ్డి కోరారు.ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం పదిన్నర నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సర్కిల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారుల సమక్షంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామన్నారు.గాజులరామారం సర్కిల్ పరిధిలో ఎలాంటి ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు.